# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 28 జనవరి 2025

Digital Edition






# కేటీఆర్‌కు ఆవేశమెక్కువ, ఆలోచన తక్కువ

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్‌కు ఆవేశమెక్కువ, ఆలోచన తక్కువ అని తెలంగాణ మంత్రి సీతక్క విమర్శించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన పథకాలను ఒక్క గ్రామానికే పరిమితం చేసినట్లుగా భ్రమ పడుతున్నారని అన్నారు.పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. చింతమడక సీఎంలం కాదు అని, ఇది ప్రజా ప్రభుత్వం, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆమె ఒక ప్రకటనలో చెప్పారు. నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కనిపిస్తుంటే కేటీఆర్ ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ప్రతి గ్రామంలో నూతన పథకాలను విజయవంతంగా ప్రారంభిస్తే కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని అన్నారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛనంగా మొదలు పెట్టి, ఇతర గ్రామాలకు విస్తరిస్తారన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని అంటూ మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ మాదిరి ఎన్నికల లబ్ధి కోసం తాము పథకాలు అమలు చేయడంలేదన్న విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు.

# బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ



ప్రజా గొంతుక డెస్క్ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నారని ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నాల్లోనే ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు.. రాజ్యాంగాన్ని మార్చాలని మోడీ ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదన్నారు.ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు.. భారతీయ జనతాపార్టీ పేరుతో చలామని అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారన్నారు. ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలని.. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని.. ఇది ఒక యుద్ధం అన్నారు. ఈ యుద్ధం గాంధీ పరివార్ కు గాడ్సే పరివార్ మధ్య జరుగుతుందన్నారు. గాడ్సే పరివార్ వైపు నుంచి మోడీ.. గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారని.. అందుకే మనమంతా గాంధీ పరివార్ గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు.

# 15 గ్యారెంటీలతో ఆప్ మేనిఫెస్టో విడుదల

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార, విపక్ష పార్టీలు ఓటర్లకు ఆకట్టుకునేందుకు వరాల జల్లులు కురిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టోను విడుదల చేసింది.మొత్తం 15 గ్యారెంటీలతో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఉద్యోగాల కల్పన, మహిళా సమ్మాన్ యోజన, సంజీవని పథకం వంటి వివిధ హామీలు ఇందులో ఉన్నాయి.ఆటో, టాక్సీ, ఈ-రిక్షా డ్రైవర్ల కుమార్తెల వివాహాలకు రూ.లక్ష అందజేయడం, వారి పిల్లకు ఫ్రీ కోచింగ్, జీవిత బీమా కల్పించడం వంటివి కూడా తాజాగా తమ మేనిఫెస్టోలో చేర్చారు. తాము అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో ఈ హామీలన్ని అమలు చేస్తామని అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.



# జగన్‌కు మరో గుడ్ న్యూస్..

ప్రజా గొంతుక డెస్క్ వైయస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ కేసుల విచారణను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలన్న రఘురామకృష్ణరాజు పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.అలాగే జగన్ బెయిల్ రద్దు చేయాలన్న మరో పిటిషన్‌ను స్వయంగా పిటిషనర్ ఉపసంహరించుకున్నారు. దీంతో జగన్ శిబిరం ఊరట చెందింది. ఈ కేసులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని ఉపయోగించి జగన్ అక్రమాస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో మొదలయ్యాయి.




# బీజేపీ కార్యకర్తలను చంపిన గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తాం?..

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ కార్యకర్తలను చంపించిన గద్దర్‌కు పద్మ అవార్డులు ఎలా ఇస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఇద్దరికి మాత్రమే పద్మ పురస్కారాలు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారుగద్దర్ పేరును ప్రస్తావిస్తూ బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికి ఇస్తామని, గద్దర్‌కు ఎలా ఇస్తాం? ఆయన భావజాలం ఏంటి? బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తామని అన్నారు. తమ కార్యకర్తలను చంపిన వ్యక్తులపై ఆయన పాటలు పాడారని, మరి అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎలా ఇస్తామని.. బరా బర్ ఇవ్వమంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సెంటిమెంట్ రగిలించి లబ్ధి పొందింది ఎవరూ రాష్ట్ర ప్రజలకు తెలుసని బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.





# రేషన్ కార్డులు ఇవ్వడం చారిత్రాత్మకమా..? :

ప్రజా గొంతుక డెస్క్ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు ఇచ్చామని.. రేషన్ కార్డులపై ఏనాడు ప్రచారం చేసుకోలేదని.. రేషన్ కార్డులు ఇవ్వడం చారిత్రాత్మకమా..? అని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.తాజాగా తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 2021 జులై 26నాడు భట్టి విక్రమార్క ఆయన నియోజకవర్గంలోనే ఫోటో దిగాడు. బీఆర్ఎస్ హయాంలో 6లక్షల 50వేల వరకు రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు.



# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్..?

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఆర్టీసీ లో కార్మికులు మళ్లీ సమ్మె బాట పట్టబోతున్నారు. నాలుగేళ్ల విరామం తర్వాత ఉద్యోగుల సమస్యలపై సాధికారత కోసం ఆందోళన చేపట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి.2021 నుంచి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ, ఉద్యోగుల విలీనం వంటి ప్రధాన సమస్యలు ఈ సమ్మెకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. సోమవారం సాయంత్రం 4 గంటలకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ కు సమ్మె నోటీసు ఇవ్వనున్నట్టు కార్మిక సంఘాలు ప్రకటించాయి. బస్ భవన్ వద్ద ఈ నోటీసు ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా వేతన సవరణ విషయంలో సంస్థ లేవనెత్తిన సమస్యలు, ట్రేడ్ యూనియన్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేయడం వంటి డిమాండ్లను కార్మిక సంఘాలు ముందుకు తెచ్చాయి.



# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ .

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా , ఇద్దరు ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ లకు ఏఆర్ఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి,వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ఏఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ మల్లేశం, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి లో 90 పిర్యాదులు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (90 ) ఫిర్యాదులు అందాయన్నారు.సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓ.పి.ఎస్ విధానాన్ని అమలు చేయాలి

గండీడ్ జనవరి 27 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లాగండీడ్ మండలం ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీంలో భాగంగా సిపిఎస్ ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ ఒకటి నుండి ప్రవేశపెట్టడం జరిగింది భద్రత లేని సిపిఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు దీని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఏదో కంటి తుడుపు చర్యగా కొన్ని మెరుపులు అద్దీ పాత పెన్షన్ పోలి ఉండేలా చూసి తమ ఉద్యోగులకు మరియు అదేవిధంగా రాష్ట్రాలను ఈ స్కీంను అమలు చేయమని కోరే అవకాశం ఉంది సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్ చత్తీస్గఢ్ జార?ండ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు కావున తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి అమలు చేయాలని గండీడ్ మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమవారం నాడు గండీడ్ మండల డిప్యూటీ తాసిల్దార్ మాధవికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.జనార్దన్ సి.పి.ఎస్ మండల అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్ రెడ్డి పి.ఆర్.టి.యు టి.ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సి.కృష్ణయ్య టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,పి.ఆర్.టి.యు తెలంగాణ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి డి. సంజీవ రెడ్డి టి. జి.యు.ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్,ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కిషన్,బాల్ రాజ్,బాబు,జోగు శ్రీనివాస్,పాండు, వినయ్ కుమార్ మల్లేష్ మహిళ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# అష్టవంకరణలతో సైడ్ కాలువ నిర్మాణాలు...

## నిర్మాణాలను పర్యవేక్షించని అధికారులు..

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 27 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(రామవరం) మున్సిపాలిటీ ఏడవ వార్డు నెంబర్ బస్తీ నందు ఇరువైపులా సైడ్ డ్రైన్లు మరియు సిసి రోడ్లు మంజూరు అవడం జరిగింది ఒకవైపు కాలువ నిర్మాణంలో ఇబ్బందులు లేకుండా బస్తీ వాసులకు మున్సిపాలిటీ వారు నోటీసులు ఇచ్చి కాలువ మీద ఉన్నటువంటి గోడలను తొలగించి కాలువను నిర్మించడం జరిగింది. అందరూ దానికి సహకరించారు మరోవైపు కాలువ నిర్మాణంలో ఇప్పుడు మునిసిపాలిటీ అధికారులు డి ఈ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పక్షపాత ధోరణిలో కాలవ మీద ఉన్నటువంటి నిర్మాణాలను అన్ని తొలగించి కాలువ మొదటిలో ఆక్రమణకు గురైన కాలువ ఇప్పుడు ఉన్న కాలువ నాలుగు అడుగుల మేర 50 అడుగుల పొడవు మేర ఆక్రమణకు గురైంది కానీ అధికారులు పట్టించుకోవడం లేదన విమర్శలు ఉన్నాయి అక్కడ కాలువ ఆక్రమించిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలువ వంకరగా అక్రమదారునికి అనుకూలంగా చేయడం జరుగుతుందని స్థానికుల ఆరోపిస్తున్నారు అలా నిర్మాణం జరిగితే ఇప్పుడున్న రోడ్డు 12 అడుగులు అది కాస్త ఏడడుగులు తగ్గుతుంది అందువల్ల మూల మలుపు కావడంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ మరియు ఫైర్ ఇంజన్ కూడా తిరగడానికి వీలు లేని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏడో నెంబర్ వార్డు బజారువాసులం ప్రధానంగా గత నెల డిసెంబర్ 30న తారీఖున మున్సిపాలిటీ కమిషనర్ కు లేక ఫిర్యాదు చేసిన కానీ మున్సిపాలిటీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరు స్పందించలేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అష్టవంకరలతో నిర్మిస్తున్న సైడ్ కాలువలను అత్యవసర పరిస్థితుల్లో ఆంబులెన్స్ ఫైర్ ఇంజన్ వెళ్ళే విధంగా ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించే సైడ్ కాలువలు నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

# ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం సందర్భంగా ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు. పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



మంగళవారం రోజున జిల్లా పరిషత్ పాఠశాల జ్యోతి నగర్, ఎన్టిపిసి లో జరిగే ఎన్ టి పి సి నూతన 2400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం కార్యక్రమం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. రేపటి కార్యక్రమం సందర్భంగా కాజీపల్లి ఆర్ఆర్ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇచ్చారు. 785 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏసీపీలు -05, సీఐ లు -25, ఎస్ఐ లు -48, మహిళా ఎస్సై-13, ఏ ఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్ 58, కానిస్టేబుళ్లు-393, మహిళా కానిస్టేబుళ్లు-145, హోంగార్డ్స్ 62, మహిళా హోంగార్లు 35 మంది మొత్తం 785 మందితో పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. సమావేశం ప్రాంతం, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డి.ఎస్.పి/ఏసిపి ఇంచార్జీ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పికప్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా సమావేశం ప్రాంతంలో సెక్టర్ ల వారిగా ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలి, సమావేశం కు హాజరు అయ్యే ప్రతి ఒక్క అధికారి భద్రత మన బాధ్యత. ప్రతి ఒక్కరి తో మర్యాదగా ప్రవర్తించాలి. ఏదైనా సమస్య సృష్టిస్తే వీడియో రికార్డింగ్ చేయాలి. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే సహించేది లేదన్న కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు...అనంతరం ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అధికారులు చేసిన అవకతవకలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం కావున అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నారు...కొందరు అధికారులు ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నారని.. అలా చేస్తే సహించబోమన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు పూర్తిస్థాయిలో అర్హులైన వారికి గుర్తించాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి, జిమ్మీ దేవేందర్, మల్లేష్ యాదవ్, పరశురాములు గౌడ్, ధర్మారెడ్డి, బుచ్చిరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, మోతి శ్రీను, కృష్ణ యాదవ్, ప్రకాష్, సదానందం, కోటేశ్వరరావు, సురేష్, ధర్మారెడ్డి, శ్రీను, బాబు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# మాజీ సర్పంచ్ గోలి నారాయణరెడ్డి మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట (జనవరి 27)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని కొప్పుల గ్రామ మాజీ సర్పంచ్ గోలి నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు నారాయణరెడ్డి రెండు దశాబ్దాలపాటు కొప్పుల గ్రామ సర్పంచ్ గా కొనసాగారు సోమవారం నారాయణరెడ్డి మృతి పట్ల బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి నారాయణరెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు నారాయణ రెడ్డి మృతి పట్ల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది ఆయన చేసిన సేవలను గుర్తించుకుంటూ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ శోకసంద్రంతో నివాళు లర్పిస్తు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## తులిప్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిరం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ పరిధి గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ లో తులిప్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ అర్పిత పర్యవేక్షణ లో సుమారు 180 మంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాధ్,ఆసుపత్రి సిబ్బంది సంజయ్, జ్యోతి,మహేష్, స్రవంతి, ఐజ్జాక్,సభ్యులు సురేష్, ఆనంద్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే,కార్పొరేటర్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్ లో 72 లక్షల వ్యయంతో నూతనంగా శాంక్షన్ అయినా నిర్మించబడ్డ సీసీ రోడ్డును కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్,132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి తో కలిసి ప్రారభించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,కాలనీ అధ్యక్షులు యేసు,132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,నార్లకాంటి దుర్గయ్య,జాకి,అంజయ్య,వీరేశం, సింహాద్రి,సత్యనారాయణ, సోమయ్య, జ్ఞానేశ్వర్,నార్లకాంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, పాపయ్య,ప్రసాద్ శర్మ,పద్మా రెడ్డి, వాని, లక్ష్మి, వనజ,క్రాంతి, వెంకట్ మహేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన కట్టమైసమ్మ దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు.

ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో సూరారం కట్ట మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి జాతర విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ... చిత్తారమ్మ దేవి చల్లని దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి సంవత్సరం అమ్మవారికి సేవ చేసేందుకు నాకు భాగ్యం కల్పిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, ప్రసాద్, మల్లేష్, దారం సాయి, కృష్ణారెడ్డి, ఈ. సురేష్, ఇంద్రసేన, సాయి గౌడ్, మహేష్ కుమార్, శివరాజ్, వెంకటేష్, లక్ష్మారెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 27:



మెదక్ జిల్లా శివంపేట మండలంలోని మగ్దుంపూర్, కొత్తపేట్, బిజిల్ పూర్, బిక్య తండా, భోజ్య తండా, గ్రామాలకు 10 మంది లబ్ధిదారులకు నర్సాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,ఈ కార్యక్రమంలో మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము. అశోక్, భోజ్య తండా మాజీ సర్పంచ్ రాజు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు, వంజరి కొండల్, బాసంపల్లి పోచ గౌడ్, టి. మహేష్, ఎండీ. ఫాజిల్, జీ.అరుణ్, కామ్లయ్యగారి. అర్జున్, కిషన్,విజయ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 8,000/- రూపాయల సైకిల్ పంపిణీ కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఎస్.ఆర్.ఆర్ తోట, కరీంబాద్, వరంగల్ ప్రాంతానికి చెందిన ఎలుగురి శ్రీనివాస్ - మంజుల దంపతుల కుమారుడు ఎలుగురి నవీన్ కుమార్ - అనురూప దంపతుల సహకారంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు మునిగాల రాంప్రసాద్ ప్రత్యేక చొరవతో నవదీప్ అనే విద్యార్థికి ? 8,000/- రూపాయల విలువ గల సైకిలను అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎలుగురి రాజ్ కుమార్, ఎలుగురి శ్రీనివాస్ - మంజుల, ఎలుగురి నవీన్ కుమార్ జాహ్నవి అనురూప, పులి కిరణ్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయుడు, విద్యార్థులకు అభినందనలు తెలిపిన

కలెక్టర్, ఎస్పీ, డిఇవో ప్రజా గొంతుక న్యూస్,(జనవరి27) సూర్యాపేట:

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో గోరెంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సీత ఇష్టాలు బుర్ర కథ కళా ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్, విద్యార్థుల ను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, ఏ ఎమ్ వో జనార్ధన్ అభినందించారు.

## విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతోన్న "గురుదేవ్"

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో విజయవంతంగా కొనసాగుతోన్న విద్యాలయమే"గురుదేవ్"ఈ విద్యాలయంలో కూడా వార్షికోత్సవ వేడుకలు జరుగుతుంటాయి.అన్నీ పాఠశాలల్లో జరిగే విధంగా కాకుండా వైవిధ్యంగా ఉంటాయి. ఈ సంవత్సరం కూడా"గురుదేవ్ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపేందుకు"నమస్కృతి" ప్రోగ్రాంను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఉద్దేశ్యం విద్యార్థులే తమ తమ తల్లిదండ్రులను స్కూలుకు సాదరంగా ఆహ్వానించడమే. విద్యాలయానికి చేరుకున్న తల్లిదండ్రులకు సుస్వాగతం పలకడంతో తల్లిదండ్రుల్లో ఎనలేని ఆనందం వారి సొంతం కావడంతో మొదటి రోజు ప్రారంభమైంది."నమస్కృతి" కార్యక్రమాన్ని ఎంఈఓ పరిటాల వెంకట రమణ, విలేఖర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన,లోగోను ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎఈవో మాట్లాడారు.గురుదేవ్ విద్యాలయం వార్షికోత్సవంలో "నమస్కృతి"ని తల్లిదండ్రులకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని,విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే విధంగా ఉందని, విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని విద్యార్థులను మనసార ఆశీర్వదించారు. నర్సరీ నుండి 4వ తరగతి వరకు చిన్నారులు సందేశాత్మకమైన కార్యక్రమాలతో పాటు అలరించే ఆటపాటలతో అందరినీ అలరించారు. రెండవ రోజు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హెచ్ జీవీ. ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 5 వతరగతి నుండి 7వ తరగతి విద్యార్థుల నృత్యాలతో మనోరంజిమగా ఉంది.మూడవ రోజు పాత్రికేయులు జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం పాఠశాల హెచ్ ఎం.హెచ్.జి.వి ప్రసాద్ జర్నలిస్టులను శాలువాలతో సత్కరించారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం




రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం నగర కార్పొరేషన్ పాలకవర్గం కాలపరిమితి జనవరి 26 ,2025 న ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రామగుండం ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ , రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి.

జిల్లా పంచాయతీ ఆఫీసర్ డిపిఓ యాదయ్య ను కలిసిన పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 27:



మెదక్ జిల్లా పంచాయితీ ఆఫీసర్ డిపిఓ యాదయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామ పంచాయితీ మరియు గ్రామ సమస్యల పై చర్చించి పిల్లుట్ల గ్రామానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి, కన్నయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లో ఉన్న బంగారుగడ్డ రాయల్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం నాడు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ని మరియు 20వ వార్డు కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ ని ఘనంగా సన్మానించారు. వీరి పదవీ కాలము ముగింపు సందర్భంగా ఘనంగా సన్మానం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పట్టణాన్నిలో చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు. వార్డులో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించి అన్ని విధాలుగా కాలనీ అభివృద్ధి చేసినందుకు, వార్డు కౌన్సిలర్ గా ఎండి బాబా షరీఫ్ ఐదు సంవత్సరాల కాలంలో వార్డులో చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుని సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ గౌరవాధ్యక్షులు ఎండి అబ్దుల్లా రాయల్ యూత్ అధ్యక్షులు యూనిస్ చోటా బాయ్ ఇబ్రహీం గోరె బాయ్ కరీం షాది ఖానా అధ్యక్షుడు కరీం ఫరహాన్ అలీమ్ కామ్రుద్దీన్ ఎండి ఇస్మాయిల్ దస్తగిరి లతీఫ్ శీను స్వామి జానీ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాగొంతుక,ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం హర్షగూడ గ్రామంలో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ తరపున మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.... ఎన్టీఆర్ అభిమాని అధ్యక్షులు.. ఆర్ వీరేష్, నరేష్, రమేష్, శివ, చిట్టి, కృష్ణ గౌడ్,చిన్న,కళ్యాణ్, ఎం. వీరేష్, శ్రీనివాస్, అన్వేష్,జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఆదాస్ విక్రమ్ మాదిగ

**(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం:జనవరి:27**

మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో ముందుకు ఊరూవాడా దండోరాలలుపెరగనిఎమ్మార్పీఎస్ ప్రస్థానంఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదు నడిబొడ్డున లక్ష డప్పుల వేల గొంతుకల నినాదంతో ఏ బి సి డి వర్గీకరణ సాధనకై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన. మంద కృష్ణ మాదిగ కి స్వాగతం పలికేందుకు, జనాల్ని మమేకం చేసేందుకు, ఇవాళ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రోజు నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . డప్పులకు, డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని 7న ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆదాస్ విక్రమ్ మాదిగఅన్నారు ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ అతిథిగా పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమానికి ప్రతి ఒక భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరైవిజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 7న ఏర్పాటుచేసి హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చోరవ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక, కార్యాచరణ.రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డాడు మనమందరం కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రం, శ్యాము మాదిగ, పెరిక శ్రీను మాదిగ, మంద కిషోర్, గణేష్, వెంకటేష్, రమణ, గోపాల దావీదు,కృష్ణ కుమార్, పెంచలయ్య, వెంకటేశ్వర్లు, నాగేందర్, వెంకటి, తదితరులు పాల్గొన్నారు



# హలో మాదిగ చలో మహేశ్వరం

నేడే వేల గొంతులు లక్ష డప్పులు రంగారెడ్డి జిల్లా మహా ప్రదర్శన ముఖ్య అతిథి :పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాకఎమ్మార్పీఎస్, మాదిగ ప్రజాప్రతినిధులు ప్రజా గొంతుక,ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనలు విజయవంతం చేయడం కోసం ఈరోజు ఎమ్మార్పీఎస్ మాదిగ ప్రజాప్రతినిలా సమావేశం మహేశ్వరం మండలం ఇంచార్జ్ బక్కని రవి మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎం ఎస్ పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ ప్రజాప్రతినిధులు ముఖ్యఅతిథిగా హనుమ గల్లా చంద్రయ్య మాదిగ మాజీ ఎంపిటిసి, ఆనందం మాజీ సర్పంచ్, బత్తుల రఘుపతి మాదిగ, బాట సురేష్ మాదిగ సర్పంచ్, పెంట నోళ్ళ నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావు గల్లా బాబు మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు, గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.. రేపు తేది 28 న మహేశ్వరం లో వేల గొంతులు లక్షల డప్పులు రంగారెడ్డి జిల్లా సన్నాహక మహా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిపద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ లి రానున్నారు కాబట్టి రంగారెడ్డి జిల్లా అన్ని మండలల ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి, ఎంఎస్ఎఫ్, మాదిగ ప్రజాప్రతిథులు విద్యార్థులు, ఉద్యోగస్తులు మేధావులు మరియు అనుబంధం సంఘాల నాయకులు, మండలం ఇంచార్జిలు, మండలం అధ్యక్షులు, సినియర్ నాయకులు అందరూ విసృతంగా గ్రామాలలో ప్రచారం చేయండి. ప్రతి మండలం నుండి పెద్ద ఎత్తున డప్పులు తో తరలించే విధంగా బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ క్షణం నుండి ఒక క్షణం వృధా చేయకుండా గ్రామాలలో మండలాల్లో విసృతంగా ప్రచారం చేసి రేపు మహేశ్వరంలో జరగబోయే వేల గొంతులు లక్షల డప్పులు రంగారెడ్డి జిల్లా మహాప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారునోటు :-ఈ కార్యక్రమనికి వచ్చే ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ (తెల్ల అంగీ, నల్ల పా యింటు ), సంకలో డప్పు వేసుకొని రాగలరు.ఈ కార్యక్రమంలో , మనోహర్ మాదిగ మాజీ సర్పంచ్, నాని భాను ప్రసాద్ మాదిగ ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నందిపల్లి మాజీ సర్పంచ్ కృష్ణ, మాదిగ దుబ్బచర్ల మాజీ సర్పంచ్ ఎర్ర సత్యం మాదిగ, సిరిపురం మధుకర్ మాదిగ,నందిగామ నరసింహ మాదిగ, తొంట జంగయ్య మాదిగ, పాయ్యాల శేఖర్ మాదిగ, జుట్టు జంగయ్య మాదిగ, సంపంగి ప్రవీణ్ మాదిగ, వడ్డేమాన్ దావీద్ మాదిగ, రాజు మాదిగ, పెండ్యాల బాలరాజు మాదిగ, మంద మహేష్ మాదిగ, అర్జున్ మాదిగ, తోట నరసింహ మాదిగ, ఏర్పుల శంకరయ్య మాదిగ , మల్లేష్ మాదిగ, నందిపల్లి కుమార్ మాదిగ, యాదగిరి మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పత్తిపాక పద్మశాలి సంఘం

**ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (జనవరి27)**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానాని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.భూపాలపల్లి ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీసులో గండ్ర సత్యనారాయణరావును పత్తిపాక పద్మశాలి కులస్తులు కలిసి శాలువాతో సత్కరించి అనంతరం ఎంఎల్ఏ కు కులసంఘం భవనం గురించి వివరించి అదనంగా మరిన్ని నిధులు కావాలని పద్మశాలి కులస్తులు కోరగా కేటాయిస్తునట్లు స్పష్టం చేయగా ఎంఎల్ఏ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు ఒకచోట కూర్చొని వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ భవనం తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాశం,చేనేత సహకార సంఘం అధ్యక్షులు గుర్రం రమేష్, కులస్తులు కందగట్ల సూర్యనారాయణ,గుర్రం కుమారస్వామి,కందగట్ల తిరుపతి, బంక ప్రవీణ్,కందగట్ల నవీన్,రాజమొగిలి,బంక భిక్షపతి,కందగట్లశ్రీధర్,చంద్రప్రకష్, శివరాజు,వెంకటేష్, చిమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 27)

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో ఎండి అబేధ గత కొంతకాలంగా అనారోగ్య కారణంగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స తీసుకోగా విషయం తెలుసుకున్న తనతోపాటు చదువుకున్న పదవ తరగతి మిత్రులు 2003-04 ఉపాధ్యాయులు కలిసి 18,500/-రూ ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కాలంగా అప్పటి మిత్రులం ఉపాధ్యాయులు కలిసి ఒక వాట్సాప్ వేదిక ద్వారా మంచి చెడులను గ్రూపులో తెలియపరిస్తే అందుకు అనుగుణంగా మిగతా మిత్రులు ఉపాధ్యాయులు స్పందిస్తూ వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రశాంత్ కర్ణాకర్ రాజు పునేష్ నాగేశ్వరరావు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు

శరత్ చంద్ర పవార్, జిల్లా ఎస్పి కామెంట్స్


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా: జనవరి: 27



నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు కబడ్డీ పోటీలను పెట్టాము ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ యొక్క టీం సభ్యుల పేర్ల జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్ లో తేది 02-02-2025 లోపు నమోదు చేసుకోవచ్చు తేది 03-02-25 - 09-02-25 వరకు మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహణ గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 5000, ద్వితీయ బహుమతి గా 2500రూపాయలు, తృతీయ బహుమతిగా 1500 మండల స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు తేది 10-02-25 - 16-02-25 వరకు డివిజన్, జిల్లా స్థాయి పోటీ డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ బహుమతిగా 10000, ద్వితీయ బహుమతి గా 5000 , తృతీయ బహుమతిగా 2500 డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలు పోటీలు.జిల్లా స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా గా 25000 ,ద్వితీయ బహుమతి 15000, తృతీయ బహుమతిగా 10000 ఇస్తారు

# రైతు మహా ధర్నా ను విజయవంతం చేయండి

**ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు రేపు28.1.2025 మంగళవారం ఉదయం 10:00గంటలకు రైతు మహా ధర్నా కార్యక్రమం నల్లగొండలో జరుగును. ఈ ధర్నాలో పాల్గొనుటకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఉదయం 9 గంటలకు చౌటుప్పల్ బస్టాండు వద్దకు చేరుకుంటారు.కావున మనమందరం 8:30గంటలకుచేరుకుని వారికి స్వాగతం పలికి వారితోపాటు నల్లగొండకు, చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలంలోని రైతులు బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లి రైతు మహా ధర్నా లో పాల్గొని విజయవంతం చేయగలరని చౌటుప్పల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ · డిజిటల్ పత్రిక
మంగళవారం 28 జనవరి 2025

## తన భర్త బండారి మల్లేశం జ్ఞాపకార్థం లక్ష రూపాయలు విరాళం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలు తన భర్త బండారి మల్లేశం జ్ఞాపకార్థం గ్రామ మాజీ సర్పంచ్ ఉసికమల్ల. చంద్రమౌళి చేతుల మీదుగా గ్రామంలోని బాల వికాస నీటి శుద్ధీకరణ ప్లాంటు చైర్మన్ ఉప్పుల శ్రీనివాస్ కి లక్ష రూపాయల నగదును అందజేశారు. రానున్న ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు చల్లని తాగునీటిని తన భర్త జ్ఞాపకార్థం అందించడం తనకు భగవంతుడు ఇచ్చిన వరమని వృద్ధురాలు బండారి ప్రమీల చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ ఆపరేటర్ రేగుల సంపత్, కర్ర శ్రీధర్, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





జగిత్యాల జిల్లా రాయికల్ మండల క్లబ్ 2025-26 సంవత్సర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు 2024-25 కార్యదర్శి కుర్మ సుదర్శన్ రెడ్డి సోమవారం తెలిపారు ప్రధాన కార్యదర్శిగా ఏం.డి రుక్మొద్దిన్,సంయుక్త కార్యదర్శి గట్టు రమేష్ నర్సయ్య ,కోశాధికారిగా సింగని రమేష్, సాంస్కృతిక కార్యదర్శి వాసరి రవి,బత్తిని భూమయ్య,కార్యవర్గ సభ్యులుగా గంప ఆనందం, చౌడారపు లక్ష్మీనారాయణ, కొత్తపెల్లి ప్రసాద్, ఏలేటి నరసింహారెడ్డి,బొంగుని భూమా గౌడ్,శ్రీనివాస్, నరేందర్,జీవన్, గౌరవ సలహాదారులుగా ఎద్దండి లింగారెడ్డి, చల్ల శేఖర్ రెడ్డి తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు.

## బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడిగా ఉప్పు నరసయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (జనవరి 27)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక నాయకుడు దామర కొండ కొమురయ్య ఆధ్వర్యంలో బీసీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి బిసి రాజ్యాధికార సమితి జిల్లా ఇన్చార్జి గోవిందుల జనార్ధన్ పాల్గొని మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా ఉప్పు నరసయ్య, ఉపాధ్యక్షులుగా కూల శ్రీను మామిడి శెట్టి చిరంజీవి, ప్రధానకార్యదర్శిగా అడప ప్రభాకర్, అధికార ప్రతినిధిగా నూనె శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా చీరాల రాకేష్ లను ఎన్నుకోవడం జరిగిందని ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే బీసీ రాజ్యాధికార గర్జనను విజయవంతం చేయాలని ఈ బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ "సమ్మె నోటీస్ "కి మహేశ్వరం ఆర్టీసీ కార్మికులు

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుకై.... ఆర్టీసీ సమ్మె నోటీస్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని ఆర్టీసీ కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకై ఈరోజు "సమ్మె నోటీస్" ఇవ్వటానికి హైదరాబాద్ కు మహేశ్వరం ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలి! 2021 వ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చేయాలి! 2017 వేతన సవరణ మరియు అన్ని డిఏల బకాయిలను వెంటనే చెల్లించాలి " గత పది సంవత్సరాలుగా వివిధ కేసుల్లో సస్పెండ్ అయినా ఉద్యోగులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి" డ్రైవ్ స్కీం నందు ఉద్యోగాలను రెగ్యులర్ ప్రతిపాదన ఇవ్వాలి, ప్రయాణికుల అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచి అన్ని ఖాళీలను భర్తీ చేయాలి ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం డిపో నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొన్న కార్మికులు శంకర్ నాయక్, అక్తర్ పాషా, జితేందర్, లింగమయ్య, కిషోర్, షరీఫ్, రమేష్, లోకేశ్వర్, గణేష్, శ్రీశైలం, నరసింహ, యాదగిరి, రూప్ సింగ్, వెంకటేష్, నరేందర్, కుమార్, ప్రతాప్ నాయక్, రామకృష్ణ, ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## మెదక్ నియోజక వర్గంలో

బిటీ రోడ్ల మరమ్మత్తులకు 15 కోట్ల రూపాయల కేటాయింపు- జి.ఓ.నెం. 59 ద్వారా నిధులను విడుదల చేసిన పంచాయితీరాజ్ శాఖ - నియోజక వర్గంలో 30.72 కి.మీ.,ల రోడ్లకు మోక్షం- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



మెదక్ నియోజక వర్గంలో బిటి రోడ్ల పునరుద్ధణకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖ నుండి జి.ఓ.నెం. 59 ద్వారా 15 కోట్ల 10 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి నిధులతో మెదక్ నియోజక వర్గంలో దాదాపు 30.72 కి.మీ.,ల రోడ్లకు మోక్షం లభించనున్నట్లు ఆయన తెలియజేశారు. కాగా మెదక్ మండలంలోని నవాపేట నుండి మగ్దుంపూర్ బిటి రోడ్డు పనులకు 172 లక్షలు, పాపన్నపేట మండలంలోని నాగ్సాన్ పల్లి నుండి కొడపక వరకు బిటి రోడ్డు పనులకు 196 లక్షలు, రామాయంపేట మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి ఆరేపల్లి మీదుగా లక్ష్మాపూర్, కాట్రియాల్, దంతేపల్లి బిటి రోడ్డు పనులకు 424 లక్షలు, చిన్నశంకరంపేట మండలంలోని జడ్పి రోడ్డు నుండి మిర్జాపల్లి తాండ బిటి రోడ్డు పనులకు 50 లక్షలు, హావేళిఘణాపురం మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు పొల్కంపేట మీదుగా బూర్గుపల్లి వరకు బిటి రోడ్డు పనులకు 508 లక్షలు, చిన్నశంకరంపేట మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు చందంపేట నుండి రుద్రారం వరకు బిటి రోడ్డు పనులకు 80 లక్షలు, నిజాంపేట మండలంలోని నిజాంపేట మండలం నుండి చల్మెడ వరకు బిటి రోడ్డు పనులకు 80 లక్షల రూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మెదక్ నియోజక వర్గంలో రోడ్డు లేని పల్లెగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు.

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో

విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్రృమం.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి





రోడ్ భద్రత మాసోత్సవల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి లోని ఐటిఐ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల న్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదా లకు గురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఇతర అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## "శ్రీ రుద్ర సహిత శత చండీ " యాగం లో మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు

ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం రేవల్లి జనార్దన్ శర్మ వ్యవసాయ క్షేత్రం దాసర్లపల్లి ముచ్చర్ల క్రాస్ రోడ్ లో శ్రీ రుద్ర సహిత శత చండీ యాగం 108 గుండాలలో శత చండీయాగం నిర్వహించడం జరుగుతుంది . ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, మరియు కోఆప్షన్ సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పూజారి లక్ష్మీనారాయణ మృతి

ప్రజా గుంతక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



నగరంలోని 14 డివిజన్ ఇందిరమ్మ కాలనీ (ఫేస్ టు) గ్రామానికి చెందిన హనుమాన్ పూజారి మాడిశెట్టి లక్ష్మీనారాయణ వయస్సు 60 సంవత్సరాలు సోమవారం మృతి చెందారు. ఇందిరమ్మ (పేస్ టు) కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వరంగల్ భాషా భాయ్ సమాచారం ఇవ్వగా 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. వారి నివాసానికి వెళ్లి భౌతికాయానికి పూలమాలవేసి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు. పస్తం శంకర్. ఎస్టీ సెల్ డివిజన్ ప్రెసిడెంట్ పులిచేరి రామకృష్ణ. ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని. బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్. ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్. ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్. సీనియర్ నాయకులు సౌరం సుభాష్. సౌరం అభిలాష్. కోగిల సుధాకర్. కోలేపాక సత్యం దస్రు నాయక్. పురాణం రవి గంధం సారంగపాణి. తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:






రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం నగర కార్పొరేషన్ పాలకవర్గం కాలపరిమితి జనవరి 26 ,2025 న ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ , రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రభుత్వంపై విమర్శ చేయడమే మీ పనా


సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి జనవరి 27 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిరోజు విమర్శ చేయడమే టీఆర్ఎస్ నాయకుల పనిన అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ప్రభుత్వానికి ప్రతిపక్షం సలహాలు సూచనలు ఇచ్చి ప్రజలను ఆదుకునేలా చూడాలి కానీ ప్రతిరోజు అనవసరమైన విమర్శ చేయడం మంచిది కాదని ఆయన అన్నారు గత పది సంవత్సరాల కాలంలో ఏం చేశారో చెప్పాలని ప్రజలకు కావలసిన ఏఒక్క సంక్షేమ పథకం గత ప్రభుత్వం. నీతులు చెప్పడం అవివేకమని ఆయన అన్నారు గ్రామాలలో పేద ప్రజలకు కావాల్సింది ఇండ్లు పెన్షన్ రేషన్ కార్డు ఇవి మాత్రమే గ్రామాలలో ప్రజలు అడుగుతారు కానీ ఈ మూడింటిలో ఏ ఒక్కటైనా పది సంవత్సరాల కాలంలో చేశారా అని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రతిపక్షం సలహాలు సూచనలు ఇచ్చి పేద ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆయన అన్నారు

## సహస్ర ను సన్మానించిన బీజేపీ మండల అద్యక్షులు కందుల శ్రీనివాస్

ప్రజా గొంతుక సుల్తానాబాద్ ప్రతినిధి:



సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పసెడ్ల రాజు కుమార్తె సహస్ర ఇటీవల కిలిమంజారో పర్వతారోహణకు వెళ్లి స్వదేశానికి వచ్చిన సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కిలిమంజారో పర్వతం అధిరోహించిన తొలి దక్షిణ భారత దేశానికి బాలిక గా సహస్ర రికార్డ్ సాధించిందని, భవిష్యత్తు లో కూడా ఇలాంటి సాహసాలు మరెన్నో సాధించి తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్లవెల్లి శంకర్, కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి,పసిడ్ల రాజు, వడ్లకొండ మహేష్ గౌడ్, మల్కా భాగ్యలక్ష్మి, వీరగొని కిరణ్, శేఖర్ మాస్టారు, జోగేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వాయిదాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. పూటకోమాటతోప్రజలనుమోసం

ప్రభుత్వ తీరుతో ప్రజాగ్రహం..ఒత్తిడిలో అధికారులు ప్రజా తిరుగుబాటు తప్పదు స్పష్టత లేని కాంగ్రెస్ పాలనా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జూటా చేసి జనవరి26 ను అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం..

బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియ ఇంచార్జ్ మైనార్టీ నాయకులు ఎండి మహమ్మద్ అలీ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



సంక్షేమ పథకాల అమలుపై మాట మార్చిన రేవంత్ సర్కార్ను ప్రజలు నిలదీయాలి..వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి 400 రోజులు దాటిన ఇప్పటికీ సంక్షేమ పథకాల అమలుపైన ప్రజలకు స్పష్టత ఇవ్వని ఆ సమర్థ సర్కారు కాంగ్రెస్ ప్రభుత్వం..కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపైన తీసుకుంటున్న అస్పష్టమైన విధానాలతో అధికారులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారు.ప్రజలలో ఉద్యోగుల పట్ల గౌరవం తగ్గిపోతుంది.కేవలం ఒక్క శాతం ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు ప్రారంభించి 99% మంది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన రేవంత్ సర్కార్ కు ప్రజలు బుద్ధి చెప్పాలి.మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకుని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామ%శీ%టున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పద్ధతిలో రాష్ట్రం లోని అన్ని గ్రామాలలో అర్హులైనా ప్రతి ఒక్కరికీ అందించాలి.మీరు ప్రారంభించిన పథకాల అమలు పట్ల ప్రజల్లో విశ్వాసం లేదు.జనవరి 26 నుండి 4 పథకాలు తెలంగాణ ప్రజలందరికీ అందిస్తామని చెప్పి నేడు మాట మార్చింది.ఫిబ్రవరి మొదటి వారం నుండి మార్చి 31 వరకు అమలు చేస్తామని చెప్పడంలో తెలంగాణ ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..గ్రామ సభలలో లబ్ధిదారులను తేల్చి అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి గ్రామసభలు పూర్తి చేసుకున్న తర్వాత ఒక శాతం ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే.రేవంత్ సర్కార్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు.ముఖ్యంగా రైతులకు రుణమాఫీ 30 శాతం మాత్రమే చేసింది బోనస్ 10% కన్నా ఎక్కువ చెల్లించలేదు రైతు భరోసాపై మాట తప్పింది రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తానని రైతులను మోసం చేసింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలను దగా చేసింది కౌలు రైతులకు రైతు భరోసాలో స్థానం లేకుండా చేసింది.గ్రామ సభలలో ప్రజలు చూపించిన నిరసన ప్రారంభం మాత్రమే భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అన్ని గ్రామాలలో అమలు చేయకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు గ్రామాలలో తిరగలేరు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక్క శాతం సంక్షేమ పథకాలను కూడా అమలు చేయలేదు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.మహిళలు,రైతులు నిరుద్యోగులు యువకులు,ఉద్యోగులు ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నారు.సంక్షేమ పథకాలను అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు అందించాలి లేనిచో ప్రభుత్వం భవిష్యత్తులో తీవ్ర నిరసనను ఎదుర్కోబోతోంది..

## కాళేశ్వరం జోన్ క్రీడాకారులకు ట్రాక్ సూట్స్ పంపిణి చేసిన సీపీ .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



కరీంనగర్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం కాళేశ్వరం జోన్ తరపున ప్రాతినిధ్యం వహించడం కోసం ఎంపికైన క్రీడాకారులకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పోలీస్ అధికారులతో కలిసి ట్రాక్ సూట్స్ అందచేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,ఈ క్రీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారులు తప్పకుండ నేను మెడల్ సదిస్తాను అనే బలమైన నమ్మకం పట్టుదలతో పోటిలలో పాల్గొనాలి అని సూచించారు. కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డిసిపి చేతన ,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, కాళేశ్వరం జోన్ కి ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పోస్టర్లను ఆవిష్కరించిన తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్

సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్,రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి, నల్లా ఫర్మిషన్ల కోసం అధికారులను సంప్రదించండి

ప్రత్యేక అధికారుల పాలనలో పారదర్శక ప్రజాపాలన: కె.ఎల్.ఆర్ నేటి నుంచి రైతుభరోసా అన్నదాతల ఖాతాల్లో వేస్తాం ఢిల్లీ... నుంచి ఉన్నతాధికారులకు కిచ్చెన్న అభినందనలు ప్రజా గొంతుక,ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



మున్సిపల్, కార్పొరేషన్ల గడువు ముగిసి... మహేశ్వరం నియోజకవర్గానికి వచ్చిన ప్రత్యేక అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మూడ్రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్... నేటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల అమలులోకి వచ్చిందన్నారు.గత పాలకులు ఏవరైనా... ఇంటి, నల్లా, ఇతరాత్ర ఫర్మిషన్ల కోసం వసూళ్లకు పాల్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని లక్ష్మారెడ్డి కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పారదర్శకత కోసమే ప్రజాపాలనను తీసుకొచ్చామని కిచ్చెన్న చెప్పారు. మీర్పేట్ కార్పొరేషన్ కు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, బడంగ్ పేట కార్పొరేషన్ కు సీఎం ప్రత్యేక కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలకు బి.శ్రీనివాస్ లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతుభరోసాను ఎకరాకు రూ.6వేల చొప్పున కర్షకుల ఖాతాల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలను ప్రజలు నమ్మటం లేదన్నారు. ఇచ్చిన ప్రతీహామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన... రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:





ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి, గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకి ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు గ్రామానికి చెందిన రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు బహుమతుల ప్రధానం చేశారు. వారి తనయుడు ప్రజ్ఞ జ్ఞాపకార్థం విద్యార్థులకి బహుమతులు అందించారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మంగ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. ఆటల పోటీలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని. పాజిటివ్ ఎనర్జీ తీసుకువస్తామని సాటి వారితో ఎలా మెలగాలో పరిస్థితులని ఎదురించి ఎలా గెలవాలో నేర్పుతాయని తరగతి గతులు విజ్ఞానాన్ని అందిస్తే ఆట స్థలాలు శారీరక దృఢత్వాన్ని ,మానసిక ఉల్లాసాన్ని పోరాటతత్వాన్ని నేర్పుతాయని తెలిపారు, అంతేకాక ప్రభుత్వ పాఠశాల్లో చదివిన ఎందరో అత్యున్నత శిఖరాలు అధిరోహించారని ఇక్కడ చదువుతున్న పిల్లలు కూడా మంచి స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆ దిశగా వారిని తీర్చిదిద్దాలని ఉపాధ్యాయుల చేతుల్లో విద్యార్థుల భవిత ఉంటుందని వారిని సరైన పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యావులు సాంబాయ్య పాఠశాల ఉపాధ్యాయులు వారికీ విద్యార్థుల తరుపున ధన్యవాదములు తెలిపారు..ఈ వేడుకల్లో పిఎసిఎస్ చెర్మెన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్, వంగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు విసిరిన వ్యక్తిపై కేసు నమోదు 14 రోజుల రిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 27)




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్ల కానిపర్తి గ్రామంలో ఆదివారం సాయంత్రం ప్రభుత్వ నిర్వహించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొనగా బొమ్మ కంటి ప్రశాంత్ అనే వ్యక్తి ఎమ్మెల్యే పై కోడుగుడ్డు విసిరాడు అది ఫ్లెక్సీ కి తగిలి కింద పడిపోయింది వెంటనే పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించింది ఈ సందర్భంగా శాయంపేట సిఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్ లు మాట్లాడుతూ ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించేది లేదని చట్టం పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 27)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో దుర్శెట్టి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు ఈ సందర్భంగా వారితో జిల్లా ఉపాధ్యక్షులు రాయ రాకుల మొగిలి, మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పున్నం సాంబయ్య ,ఎర్ర తిరుపతిరెడ్డి తదితరులున్నారు

# గద్దర్‌ను అవమానించడం అంటే పేద ప్రజలను అవమానించడమే

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి
భువనగిరి జనవరి 27 ప్రజా గొంతుక ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ అవార్డులు అందజేసిన జాబితాలో ప్రజా గాయకుడు ఉద్యమకారుడు. అమరుడు పేద ప్రజల హృదయాలలో చోటు సంపాదించిన గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని లేకుంటే దళిత సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని టి యు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్. అన్నారు.

# చిరు వ్యాపారుల నూతన సంఘం ఏర్పాటు

**ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్**



నూతనంగా చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం ఏర్పాటు చేయడం జరిగినది, ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య ముఖ్య అతిథులుగా రావడం జరిగినది,, ఐఎన్టియుసి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం ఏర్పాటు చేయడం జరిగినది, చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంగం అధ్యక్షులుగా బోదుల యాదగిరి,, ఉపాధ్యక్షులు గా మొహమ్మద్ చాంద్ పాషా, కార్యదర్శి గా వలిగొండ బిక్షం, ప్రధాన కార్యదర్శి గా బంధారపు శివ, కోశాధికారి గా ముత్యాల గణేష్ కుమార్, ప్రధాన కోశాధికారి గా పాలకూర వెంకటేష్, అడ్వైజర్ గా నిమ్మల చరణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు గా భారతమ్మ ఉపాధ్యక్షురాలు గా పారిజాత ముత్యాల రాములమ్మ కారింగ ఉషమ్మ బోయ అండలు,సహాయ గౌరవ అధ్యక్షులుగా, ఎర్ర సాని విజయకుమార్ భోగ అంబదాస్, భోగ రాజేష్ గడ్డమీద బాబు అలిసేరి బాలరాజు బాలగోని శివయ్య నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గాన్ని హెూల్సేల్ వ్యాపారులు సయ్యద్ సదుల్లా,ముక్కిడి వెంకటేశ్వర్లు, సయ్యద్ దస్తగీర్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. అదేవిధంగా పూల శాలువాలతో వారిని సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల చిరు వ్యాపారులు పాల్గొనడం జరిగినది.

# శ్రీ సాయి గ్లోబల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చూపరులను ఆకట్టుకుంటున్న జూనియర్ పవన్ కళ్యాణ్ ప్రచారం వినుత్న రీతిలో ప్రచారం నిర్వహించిన
శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్ అండ్ వీల్ కేర్ నిర్వాహకులు ప్రజా గొంతుక న్యూస్,(జనవరి27) సూర్యాపేట:




జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్ అండ్ వీల్ కేర్ సేవలను 18 చేసుకోవాలని నిర్వాహకులు దారపునేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ శబరి అయ్యప్ప దేవాలయం నుండి శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్ సేవలను ప్రజలకు చేరవేసేలా జూనియర్ పవన్ కళ్యాణ్ తో చేపట్టిన ప్రచారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల మనలను పొందేలా అధునాతన టెక్నాలజీతో కార్ సర్వీసింగ్ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా డేటింగ్, పెయింటింగ్, కార్ వాషింగ్ ,వీల్ అలైన్మెంట్ ,విల్ బ్యాలెన్స్, బెండింగ్ ,నైట్రోజన్ గ్యాస్, టైర్ చేంజ్ వంటి సేవలను తక్కువ ధరలో కార్ యాజమాన్యానికి సర్వీస్ అందజేస్తున్నామన్నారు. నేటి నుంచి 15 రోజుల వరకు వాహన అలెజ్మెంట్ 40 శాతం మేర 400 రూపాయలతో చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆయిల్ ఫుల్ సర్వీస్ చేస్తున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి ఏ విధంగా అయితే మమ్మల్ని ఆదరిస్తున్నారో అదేవిధంగా ఆదరించి సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ఆకట్టుకున్న జూనియర్ పవన్ కళ్యాణ్ ప్రచారంజిల్లా కేంద్రంలోని శ్రీ శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ సాయి గ్లోబల్ మారుతి సుజుకి సుజుకి తన సేవలను విస్తరిస్తూ నూతనంగా రెండవ బ్రాంచ్ శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్ సేవలను ప్రజలకు చేరవేసేలా జూనియర్ పవన్ కళ్యాణ్ తో ప్రచార నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన వీధుల్లో వినూత్న రీతిలో పవన్ కళ్యాణ్ సంభాషణ నృత్యాలు చేస్తూ జూనియర్ పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించాడు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఈ ప్రచారాన్ని తిలకించేందుకు బారులు తీరుతున్నారు.

# పదవికాలం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, అధ్యక్షులను కలిసిన సీనియర్ నాయకులు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పదవికాలం ముగిసిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్ లు . ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబెర్ తలారీ వీరేష్, శ్రీకాంత్ రెడ్డి, జగన్ యాదవ్, నాగరాజ్ యాదవ్, సాయి, ఆంజనేయులు వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు,సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లి లో వీర యాకుబ్ గల్లీలో సిసి రోడ్డు వేయించడం జరిగింది. శ్రీపతి వాడలో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీర రవి,సీలువేరి విజయ్(మాస్)అధికారులు,స్థానిక ప్రజలు ఉన్నారు.

# దున్నపోతుకు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 27



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రజా ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు ప్రజాపాలన చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇకనైనా ప్రజా సమస్యలు పట్టించుకోవాలని దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని ఇప్పటివరకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకుల కాలం చెల్లిపోయింది అని కనీసం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కి నివాళులర్పించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని చెప్పి మళ్లీ మాట మారుస్తున్నారని మళ్ళీ మాట మారుస్తూ కాలయాపన చేస్తున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఒక్క సీటు కూడా రాదు అని విమర్శించారు రైతు భరోసా రైతు కూలీ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు జారీ ఇందిరమ్మ ఇల్లు ఇవన్నీ బోగస్ అని కేవలం స్థానిక ఎలక్షన్స్ స్టంట్ మాత్రమే అని ఇప్పటివరకు యొక్క పథకం కూడా ప్రజలకు అందడం లేదని మళ్లీ వాయిదాలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఈ సందర్భంగా వారు మాట్లాడారు కాలయాపన చేయకుండా ప్రజలకు ప్రజాపాలన అందించాలని సిగ్గులేని కాంగ్రెస్ నాయకులారా ఖబడ్దారని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మారేపల్లి మోహన్ మైలారం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల శ్రీనివాసరెడ్డి ,పసుల ప్రవీణ్, మండల నాయకులు మైలారం మాజీ సర్పంచ్ మస్క సదయ్య, ఎండి రాజ మహ్మద్, నమిత బాజీ అశోక్ ,వెంకట్,ఎండి రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న.. మెరుగు భీష్మ చారి, ఆకుల మహేందర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఫౌండేషన్ అవయవ శరీర నేత్ర దానాలపై రెండు తెలుగు రాష్ట్రాలలో 2008 సంవత్సరం నుండి విశేష కృషి చేస్తున్న క్రమంలో, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో 200 వరకు నేత్ర, అవయవ, శరీర దానాలను చేయించడం ఓదెల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నాయకత్వంలో ప్రతిఒక్కరు నేత్రదానం చేయాలని తీర్మాణాలు చేసి కలెక్టర్ కి సమర్పించిన దానిని గుర్తించి, ఓదెల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ని అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిని(సోషల్ సర్వీస్)విభాగంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రం పందుకున్నారు. ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం, మెరుగు సారంగం, వీరిని ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కే.ఎస్.వాసు నూక రమేష్ .సాన రామకృష్ణారెడ్డి అభినందించారు.

# రక్తదానం మహా ప్రాణదానం

రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి వికారాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం
దయాలసిస్ వ్యక్తి అంజయ్యకు అండగా యువశక్తి ఫౌండేషన్ మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన శివకుమార్
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన దయాలసిస్ వ్యక్తి అంజిలయ్య పాలమూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం జరిగింది. ఆయనకు రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే రక్తం ఎక్కించాలి అనడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ సభ్యులు. మానవత్వ హృదయంతో స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు. మానవత్వంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ నరేష్ కుమార్ తో రక్తదానం చేసి అంజిలయ్య ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది. కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ శివకుమార్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దయాలసిస్తో బాధపడుతున్న అంజయ్యకు ప్రతిసారి యువశక్తి ఫౌండేషన్ బ్లడ్ ఏర్పాటు చేస్తామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరేష్, నరేష్ కుమార్,శివ,సాయి,మోహన్ కుమార్,ప్రకాష్ ఉన్నారు.

# అంగరంగ వైభోగంగా వీడ్కోలు సన్మాన మహోత్సవం

**ప్రజా గొంతుక న్యూస్,(జనవరి27) సూర్యాపేట**



పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఆత్మీయ వేడుకోలు సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడిచిన ఐదు సంవత్సరాలు సూర్యాపేట పట్టణ అభివృద్ధికి నాకు సహకరించిన కౌన్సిల్ పాలకవర్గానికి మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాలకవర్గం సూర్యాపేట చరిత్రలోనే ఎంతో ఆదర్శంగా ఉంటుంది అని అన్నారు. ఎందుకంటే కరోనా వ్యాధి వ్యాపిస్తున్న లెక్కచేయకుండా ప్రజల్లో ఉండి ప్రజల ప్రాణాలు కాపాడి అదేవిధంగా ఎన్నో నిలిచిపోయే ఉన్నత కార్యాలయాలు, మెడికల్ కాలేజ్ మీనీ ట్యాంక్ బండ్ లాంటివి మరెన్నో నిర్మించి సూర్యాపేటకు బహుమతిగా అందించాము అని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజల్లో ఎలా ఉన్నారో ఇకపై కూడా ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను నెరవేరుస్తూ మరల ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి కౌన్సిల్ పాలకవర్గంలో నిలుస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. తదన అనంతరం కౌన్సిలర్ అందరూ వారి వారి అనుభవాలను తెలియజేస్తూ వారిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ గౌరవ కౌన్సిలర్ల పదవీకాలం తీరిన మీరు చింతపడాల్సిన అవసరం లేదు మీరు ప్రజలకు అధికారులకు మార్గదర్శకులుగా ఉంది ప్రజల సమస్యలు ఎప్పుడు తీసుకువచ్చిన వాటిని నెరవేర్చుటకు నేను మా అడ్మినిస్ట్రేటివ్ మీకెప్పుడు అందుబాటులో ఉంటాము అని కమిషనర్ అన్నారు. తదనంతరం గౌరవ కౌన్సిలర్లు అందరికీ సన్మానం చేసి వారి చిత్రపటాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈ ఈ కిరణ్, డి ఈ సత్య రావు, రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ ఐ గౌస్, టిపిఓ సోమయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# క్రేడాస్ సేవలు వినియోగించుకోవాలి

క్రేడాస్ కంపెనీ సీఈఓ శైలేంద్ర కుమార్

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి27) సూర్యాపేట:



అన్ని ఔషధాలపై 20శాతం డిస్కౌంట్ తో అందించే క్రేడాస్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని క్రేడాస్ కంపెనీ సీఈవో శైలేంద్ర కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారి (పూల సెంటర్ ప్రాంతం) లో ఇంద్రపల్లి వసంతకుమారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన క్రెడాస్ మెడికల్ షాప్ ను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రం తో పాటు సూర్యాపేట జిల్లా కేంద్రంలో క్రెడాస్ మెడికల్ షాప్ కు రోజుకు ఆదరణ పెరుగుతుందని ప్రస్తుతం నాలుగవ బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. వినియోదారుల మనలను పొందేల క్రేడాస్ సేవలను విస్తరిస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని రకాల మెడిసిన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో బొజ్జ ప్రసాద్, ఫార్మసిస్టు నవ్య, కలకోట్ల మహేష్, ప్రణయ్ ,సంతోష్ ,సాయి పాల్గొన్నారు



# చందానగర్ సర్కిల్ కార్యాలయంలో లిఫ్ట్ ను ప్రారంభించిన పిఏసి చైర్మన్ గాంధీ


శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 27 (ప్రజాగొంతుక):

చందానగర్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో రూ. 29.80 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టిన కార్యాలయం మరమత్తులు,నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ను సోమవారం పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై డీసీ మోహన్ రెడ్డి , కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి , ఉప్పలపాటి శ్రీకాంత్ , జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేశారని, ఆఫీస్ పని కోసం వచ్చే మహిళలకు ,సీనియర్ సిటిజన్ వాళ్ళ సౌకర్యార్థం లిఫ్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ కివిఎస్ రాజు, డీఈ శ్రీ దేవి, డీఈ దుర్గాప్రసాద్, ఏఈఈ లు ప్రశాంత్, ప్రతాప్, ప్రశాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్ధన్ రెడ్డి, అక్బర్ ఖాన్,భవాని, అనిల్, నరేందర్ బల్లా, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 27 (ప్రజాగొంతుక):**







చందానగర్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో సోమవర్మ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ డీసీ శ్రీ మోహన్ రెడ్డి , కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులతో కలిసి పాల్గొని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా %ూూజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పలు కాలనీ వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనుల పై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని అన్నారు. పలు కాలనీల నుండి కాలనీ వాసులు వచ్చి నేరుగా ప్రజావాణి లో వారి సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది. కొన్ని కాలనీలలో రోడ్లు, డ్రైనేజి, వంటి సమస్యలను వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నారు అని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమగ్ర , సంతులిత అభివృద్ధి లో భాగంగా ప్రతి డివిజన్ల లో మౌళికవసతుల కల్పన కొరకై ప్రతి డివిజన్ లో అవసరమైన ప్రతిపాదనలు తీసుకోవడం జరిగినది అని,పనులు త్వరిత గతిన చేపట్టాలని, అత్యవసర పనుల ను గుర్తించి,ప్రథమ ప్రాధాన్యత గా పనులు గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేసిన ఎమ్మెల్యే గాంధీ అదేవిధంగా అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతి పై సమీక్షా జరపడం జరిగినది. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని %ూూజ% చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ కెవిఎస్ రాజు, డీఈఈలు శ్రీ దేవి, దుర్గాప్రసాద్, ఏఈఈలు ప్రశాంత్, ప్రతాప్, ప్రశాంత్, ఏ ఏంఓ హెచ్ రవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్ధన్ రెడ్డి,నాగరాజు, ఓ వెంకటేష్ అక్బర్ ఖాన్, పోషయ్య,భవాని, అనిల్, నరేందర్ బల్లా,యూసఫ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గం నందిగామ నరసింహకు కీలక పదవి

టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితం మహేశ్వరం నియోజకవర్గం నందిగామ నరసింహ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితుడు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నందిగామ నరసింహ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులయ్యారు. నియామక పత్రం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి చేతుల మీదుగా దీప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అందుకున్నారు. ఈ సందర్భంగా,దీప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-నరసింహ కార్యకర్తగా పార్టీకి ఎంతో సేవ చేశారని,ఈరోజు కాంగ్రెస్ పార్టీలోనే కష్టపడే వారికి గుర్తింపు లభించింది. నరసింహ కు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి,సమర్థవంతంగా సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నరసింహ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎస్సీ సెల్ చైర్మన్ నగర ప్రీతం,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి,మరియు సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం, కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజల మద్దతు పొందే దిశగా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్,ఒత్తుల రఘుపతి,సిహెచ్ యాదయ్య,ఆవుల యాదయ్య, మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,బొక్క భూపాల్ రెడ్డి, నడికుడి శివ,చేపంగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 27 (ప్రజాగొంతుక):

చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి 65 ప్రధాన రహదారి పై రూ. 170 కోట్ల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను, సర్వీస్ రోడ్డు విస్తరణ వరద నీటి కాల్వల నిర్మాణం పనులను, మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులను సోమవారం ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి , ఉప్పలపాటి శ్రీకాంత్ లతో పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బిహెచ్ఈఎల్ చౌరస్తా కు మహర్దశ అని , త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తీరునని, రూ. 170 కోట్ల రూపాయల అంచనావ్యయంతో 1.65 %ఖవీ% మేర పొడవు, 6 లైన్ల బ్రిడ్జి, 6 లైన్ల సర్వీస్ రోడ్డు తో కుడిన ఫ్లై ఓవర్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణము పనులను వేగవంతం చేయాలని, వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులకు చైర్మన్ గాంధీ తెలిపారు. తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్దన్ రెడ్డి,నాగరాజు, ఓ వెంకటేష్ అక్బర్ ఖాన్, పోషయ్య,భవాని, అనిల్, నరేందర్ బల్లా,యూసఫ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆర్డీవో కు వినతి పత్రం

ప్రజ గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి కి వినతి పత్రం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగర్ల మేది రాందేవ్ ఎడ్ల మహాలింగం అందించారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7,500 కోట్లు బకాయిలను విడుదల చేయాలని ఇప్పుడు ఇస్తున్న స్కాలర్షిప్ 5000 నుండి 20వేల కు పెంచి చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించాలి. విద్యాశాఖ మంత్రిని నియమించి రాస్తున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి యువతలకు స్కూటీలు ఇవ్వాలి. సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు మెస్చార్జులు 3500 పెంచాలి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నది ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ నుండి పదివేల పెంచాలి రాష్ట్రంలో ఖాళీ ఉన్న రెండు లక్షల 50వేల ఉద్యోగాలకు భర్తీ చేయాలి నిరుద్యోగులకు 300 నిరుద్యోగ భృతి ఇవ్వాలి ప్రభుత్వం ఎనీ ఫెస్టుల ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలి విద్యార్థుల సమస్యలపై ఐఏఎస్ కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలన్నీ వెంటనే పరిశీలించాలి ఆర్డీవో ను కోరడం జరిగింది ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం అశోక్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ భావజాలం ఉన్న వారికే అవార్డు లు ఇస్తారా? హాఫిజ్‌మొల్సాబ్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)



మెదక్, బీజేపీ భావజాలం ఉన్న వారికే అవార్డు లు ఇస్తారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ ప్రశ్నించారు, బండి వ్యాఖ్యలు హాస్యాస్పదం అని అన్నారు, గద్దర్ కు పద్మ అవార్డు ఇవ్వబొమ్మనా బండి సంజయ్ వ్యాఖ్యలను హాఫిజ్ మొల్సాబ్ ఖండించారు, తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి పేరును ప్రతిపడిస్తే తప్పు అని కౌంటర్ ఇచ్చారు.

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి. ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శాసనమండలి సభ్యులుఅలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో సూర్యాపేట డివిజన్లోని ముఖ్య కార్యకర్తల సమావేశం టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ,దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న వివిధ సప్లమెంటరీ బిల్లు లైన సంపాదిత సెలవులు ,జిపిఎఫ్ రుణాలు, మెడికల్ రియంబర్స్మెంట్ ,పెన్షన్ బకాయిలను వెంటనే ఆర్థిక శాఖ ద్వారా క్లియర్ చేయాలని సూచించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించి ఆరోగ్య కార్డులు, మంజూరు చేయాలని, పదోన్నతులు కల్పించాలని, జీరో వన్ జీరో వేతనాలు అమలు ,ఉపాధ్యాయుల ప్రమోషన్లు అమలు చేయాలని సూచించారు. ప్రీ ప్రైమరీ తరగతులను అంగన్వాడీల్లో కాకుండా ప్రాథమిక పాఠశాలలోనే నిర్వహించాలని తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టైం స్కేల్ వర్తింపచేయాలని మరియు వివిధ రకాల సెలవులను వర్తింప చేయాలని సూచించారు. వివిధ మేనేజ్మెంట్ లోని గురుకుల పాఠశాలలో పనివేళలను సరిచేయాలని, గురుకుల పాఠశాల పారిటీ స్కేల్స్ అమలు చేయడంతో పాటు ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని తెలియజేశారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు, సూర్యాపేట జిల్లా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య జిల్లా ఉపాధ్యక్షులు కె అరుణ భారతి జిల్లా కోశాధికారి జి వెంకటయ్య జిల్లా కార్యదర్శి బి ఆడం వి రమేష్ సిహెచ్ రమేష్ డిలాలు జి శోభారాణి సిహెచ్ వీరారెడ్డి ఆర్ శీను పి అభినవ్ పి కరుణాకర్ రెడ్డి, పి నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్ ,ఏ శీనయ్య కే సీనయ్య ,డి దయాకర్ ,కె రాజన్న ,ఎం వంశీ, ధారాభిక్షం,ఆర్ సత్యనారాయణ కే ఉదయభాస్కర్ సైదా తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వెంపటి వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని వాసవి భవన్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష పదవికి ఎన్నికకు జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ గా వనమా వెంకటేశ్వర్లు, లక్ష్మీ శెట్టి శ్రీనివాసులు వ్యవహరించగా సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం కు చెందిన వెంపటి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఒక్కరే నామినేషన్ వేయడంతో వెంపటి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వనున్నారు ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఆర్య వైశ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫిబ్రవరి రెండో తారీఖున అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనా రవి, నాగేశ్వరరావు,శ్రీనివాస్ ,శ్రీను,మురళీ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(రామవరం) తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ 2025 జనవరి 27 సోమవారం కొత్తగూడెం ఏరియా,కార్పోరేట్ ఏరియా యూనియన్ ఆఫీస్ రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్ నందు పీవీ కె, జి కె ఓ సి లలో టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ%శీ% సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది...తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గుగని కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) తన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంది. ఈ వేడుకలు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ బొగ్గుగనుల ప్రాంతాల్లో నిర్వహించబడుతున్నాయితెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కార్మికులకు అనేక రకాల సౌకర్యాలు కల్పించింది. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం భవిష్యత్తులో కూడా కార్మికుల హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుంది. కార్మికుల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తుంది.తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవం కార్మికులందరికీ ఒక ఆనంద దినం. ఈ వేడుకలు కార్మికుల ఏకత్వానికి నిదర్శనంగా నిలుస్తాయి.ఈయొక్క కార్యక్రమానికి ముక్య అతిథులుగా టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరబద్రం ,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ,విజయ్ కుమార్, రాజ్ కుమార్,కార్పొరేట్ బ్రాంచి సెక్రటరీ శివకుమార్ గారు, సెంట్రల్ వర్క్షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్ , సివిల్ డిపార్ట్ మెంట్ పిట్ సెక్రటరీ సూర్యనారాయణ తెలంగాణ , ఎస్ %డ%పిసి పిట్ సెక్రటరీ కుమార్ , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అమరేందర్, మరియు అహరోన్ ,తిరుపతి,రమేష్ , టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఆఫీసుల కోసం బిల్డింగుల పరిశీలన

మహమ్మదాబాద్ జనవరి 27 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నెం.1 లో సోమవారం అధికారులు, నాయకులు బిల్డింగులను పరిశీలించారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గల తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు లేకపోవడంతో తాత్కాలికంగా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు సోమవారం, పరిశీలన చేశారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రాథమిక పాఠశాల నెంబర్ 2 లోకి విద్యార్థులను తరలించి కార్యాలయాల ఏర్పాటుకు గల అవకాశాలను మండల విద్యాధికారితో చర్చించి పరిశీలన చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో దేవన్న, ఎంఈఓ రాజు నాయక్, ఎంపీ ఓ నరేందర్ రెడ్డి, ఏఈ మతిన్, కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు కెఎమ్ నారాయణ, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శాంతి రంగ్యా నాయక్, రాజేందర్ రెడ్డి, మోహన్ నాయక్ , ఈసా,వెంకట్ రాములు, సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి పై ఇష్టను సారంగా మాట్లాడం సరి కాదు

## ఆరు గ్యారెంటీ పథకాల అమలు పై విమర్శలు సరి కాదు

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**



చౌడపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకల్ పల్లి శేకర్,రాజేందర్ రెడ్డి సోమవారం రోజున ఓ పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పై ఇష్టాను రీతిగా మాట్లాడుతున్నారు.బిఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డిని విమర్శించి గొప్పోడు కావాలని లేదు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి లేదు అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు అవాస్తవాలు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు.మల్కాపూర్ గ్రామానికి వచ్చిన నిధులు,రేషన్ కార్డులు,ఇండ్ల గురించి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్కాపూర్ గ్రామ సభలో చెప్పాల్సిన సందర్భాన్ని కల్పించింది సుధాకర్ రెడ్డి హే అని అన్నారు.23-1- 2025 రోజున మల్కాపూర్ గ్రామసభలో తన స్థాయి మరిచి ప్రభుత్వం నుండి ఇండ్లు,రేషన్ కార్డులు రావని ఆరుగారంటీలు అమలు కాలేవని అధికారులు చెప్పేవన్నీ మాయ మాటలని ప్రభుత్వంపై పచ్చి అబద్దాలు చెప్పడమే కాకుండా పత్రికా ప్రకటన కూడా ఇవ్వడం బిఆర్ఎస్ నాయకులకు సరి కాదు అని అన్నారు.అందుకే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సంవత్సర కాలంలో మల్కాపూర్ గ్రామానికి తెచ్చిన అభివృద్ధి పనులతో పాటు ఎన్ని నిధులు తెచ్చాము అని చెప్పి, బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఎన్ని నిధులు తెచ్చావో చెప్పమని అడిగారు.దానికి సమాధానం చెప్పకుండా మీ పార్టీ నాయకులతో ఇష్టనుసారంగా మాట్లాడించావు.కాంగ్రెస్ అధ్యక్షునికి అనుభవం తక్కువ ఉంది అంటున్నారు.నిజమే మా అధ్యక్షుడు మీలాగా అన్ని పార్టీలు తిరగలేదు. అందరి నాయకుల చుట్టూ తిరగలే. కాబట్టి అనుభవం పెంచుకోలేదు. మండల ఏర్పాటు మీ అధ్యక్షుడు చేశాడు అంటున్నారు కదా మండలం కావాలని ఉమాపతి రెడ్డి గారు ధర్నా చేస్తుంటే నువ్వు మరికల్ లో ధర్నా చేసి ఉమ్మడి 5 గ్రామపంచాయతీలను నవాబ్ పేట లో కల్పలేదా..నవాబ్ పేట నాయకులు నిన్ను పట్టించుకోవటం లేరని నీ స్వార్థానికి చౌడాపూర్ మండలం అయితే నేనే పెద్ద నాయకునిగా ఉండొచ్చని కలలుగని ఐదు ఉమ్మడి గ్రామపంచాయతీ ప్రజల వద్దన్నా...కూడా నీవు ఎవరి మనోభావాలను పట్టించుకోకుండా పిల్లి ఎలాగైతే తన పిల్లలను ఏడిండ్లు తిప్పినట్టు 5 గ్రామపంచాయతీ ప్రజలను తిప్పలేదా. ఇది నీ స్వార్థ రాజకీయం కాదా. మండల అభివృద్ధి మా పార్టీ అధ్యక్షుని పాత్ర లేదని అంటున్నారు. మీరు మండలం ఏర్పడి తరువాత ఒక్క ఎమ్మార్వో ఆఫీస్ మినహా ఏమి చేయలేరు. మా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పనిచేయాలని తపన ఉన్న నాయకుడు గనుక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి తో హాస్టల్లు,ఎంపీడీవో ఆఫీస్, గ్రంథాలయం,సొసైటీ,మార్కెట్ కమిటీ ఇలా ఎన్నో పనులు తెచ్చిన మాట వాస్తవం కాదా.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవి మీ బిక్ష అంటున్నారు. కానీ మేము మీ అంత పెద్ద పెద్ద మాటలు అనలేము.మరి మీ పార్టీ వారు అనుభవించిన సీఎం పదవి,మంత్రి పదవులు ఎవరు తెలంగాణ ఇస్తే అనుభవించారు.మా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తేనే కదా మీరంతా పదవులు అనుభవించింది. శిలాఫలకాల ధ్వంసం గురించి మాట్లాడారా అర్హత మీకు లేదు ఇందులో మీ అనుచరుల పాత్ర ఉంది అనే సందేహం మాకు ఉంది.10 పది సంవత్సరాలుగా ఎన్ని రేషన్ కార్డులు, ఎన్ని ఇండ్లు ఇచ్చారు,మల్కాపూర్ గ్రామానికి ఎన్ని నిధులు సమాకుర్చడం జరిగింది అని వివరాలు చెప్పకుండా గ్రామ సభ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరి కాదు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి అందించడని కూడా విమర్శలు చేయడం సరికాదు. ఇప్పటికైనా తమ గౌరవాన్ని కాపాడుకుంటూ పరిపాలన పై సలహాలు,సూచనలు అందిస్తే మా మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీకరిస్తారని,విమర్శనాలను ముగింపు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మట్టి దందాల్లో సూత్రధారులు ఎవరు...

మట్టి దందాకు అధికారుల అభయ హస్తం

ప్రజాగొంతు న్యూస్ హుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలను అతిక్రమించి ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద ప్రభుత్వ భూముల్లో జేసీబీతో అడ్డగోలుగా తవ్వి పగలు రాత్రి అనే తేడా లేకుండా ట్రిప్పర్లతో యథేచ్ఛగా తరలించి మట్టిదందా కొనసాగిస్తూ ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారు. ఈ మట్టిదందాలో అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు భాగస్వామ్యులుగా ఉన్నారని సమాచారం. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే స్థానిక మున్సిపాలిటీ రోడ్లకు మట్టి అవసరమంటూ ప్రజలను తప్పుదారి పట్టించి బహిరంగంగా రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలించి అక్రమార్కులు కోట్ల రూపాయల దందా చేస్తున్నారు. ఇట్టి అక్రమ మట్టిదందాపై రెవెన్యూ , మైనింగ్, పోలీస్ , పర్యావరణ శాఖల అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకుంటే ఈ సమస్యను అరికట్టవచ్చు కానీ మట్టి అక్రమ దందాకు అధికారుల అభయ హస్తం ఉందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.మట్టి మాఫియాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ దందాతో రాజకీయ నాయకుల సంబంధాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజల డిమాండ్ కొనసాగుతోంది.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,కేసిరెడ్డిపల్లి గ్రామంలోని పలు కుటుంబాలని పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించిన రిక్కల బుచ్చమ్మ మరణించడంతో వారి కుమారుడైన ఆగం రెడ్డి మరియు తాళ్లపల్లి నర్సమ్మ మరణించడంతో వారి కుమారులైన సిద్ది రాజయ్య బిక్షపతి మరియు బొడ్డు రమేష్ భార్య సాత్విక మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్ ,ఇమ్మడి యాకం రెడ్డి, ఇమ్మడి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, ఇమ్మడి మధుసూదన్ రెడ్డి నర్ర దామోదర్, దామెర రాములు, రీక్కల నర్సింలు, భాస్కర్, రాజు, గాలి తిరుపతి, బాలరాజు, సిద్ధారెడ్డి, సంతోష్ రెడ్డి, యాకం రెడ్డి, మహేష్ రెడ్డి, బైరగొని సంతోష్ ,గాలి బాల్ రాజ్ ,బాపిరాజు, అనిల్, సతీష్ రెడ్డి గుంటుపల్లి సతీష్,ప్రశాంత్, వినోద్, దామెర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జట్టు కెప్టెన్ గా పోలెబోయిన వైష్ణవి రత్న



ప్రజా గొంతుక/పినపాక ఆర్ సి,, జనవరి 27,జాతీయ స్థాయి అండర్– 17 బాలికల క్రికెట్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు పినపాక మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన చెందిన వైష్ణవిరత్న ఎంపికైంది. వైష్ణవి రత్న పినపాక జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతూ హైదరాబాదులోని నెక్స్ట్ జెన్ క్రికెట్ అకాడమీ శిక్షణ పొందుతూ ఉన్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కెప్టెన్ గా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఖమ్మం జట్టును ప్రథమ స్థానం రావడం ద్వారా తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా ఎంపికైనట్టు ఖమ్మం జిల్లాస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరసింహమూర్తి తెలిపారు. పినపాక మండల విద్యార్థిని తెలంగాణ క్రికెట్ జట్టుకు కెప్టెన్గా ఎంపీ కావడం పట్ల పినపాక జూనియర్ కళాశాల అధ్యాపకులు, మండల వాసులు అభినందనలు తెలిపారు. వైష్ణవి రత్న తండ్రి పోలెబోయిన అనిల్ కుమార్ పిడిగా విధులు నిర్వహిస్తున్నారు.

# మరణంలో వీడని భార్యాభర్తల బంధం

భర్త మరణించిన గంటల వ్యవధి లోనే భార్య మృతి

సామాజిక కార్యకర్త కర్నె రవి ఇంట విషాదం



ప్రజా గొంతుక/మణుగూరు :మూడుముళ్లు, ఏడడుగులతో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకూ అలాగే సాగింది. అనారోగ్యంతో భర్త మృతి చెందిన గంటల వ్యవధిలో భార్య కూడా కన్నుమూసింది. ఈ విషాద ఘటన మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జరిగింది. భార్యాభర్తల బంధం శాశ్వతం. వారిరువురు ఒకరికోసం ఒకరు బతకడమే జీవితం.. ఇది నిజం.. అందుకు సజీవ సాక్ష్యం ఆ దంపతుల జీవితం.. వివరాల్లోకి వెళ్తే పగిడేరు గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నే రవి తండ్రి సోమయ్య అనారోగ్యంతో ఈనెల 24న మృతి చెందారు .కాగా, తన భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య కర్నె నాగమ్మ గుండె ఆగిపోయింది. జీవితాంతం తోడు నీడగా ఉంటామని చేసిన పెళ్లి నాటి ప్రా మాణాన్ని పాటిస్తూ భర్త వెంటే పయనించింది ఆ ఇల్లాలు. మృత్యువు లోను వారి బంధం విడిపోలేదు. సోమవారం భార్య నాగమ్మ గుండెపోటుతో మృతి చెందింది. గ్రామానికి చెందిన భార్య భర్తలు, సామాజిక కార్యకర్త రవి మాతృ మూర్తులు ఇద్దరు కొన్ని గంటల సమయంలోనే చనిపోవడంతో రవి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు ఆయనను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి...

సిపిఐ కార్యవర్గ సభ్యులు కోడం స్వామి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండలంలోని అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ కార్యవర్గ సభ్యులు కోడం స్వామి కోరారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లపై అవకతవకలు జరుగుతున్నాయని నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందించాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతి పత్రం అందజేశారు. గుంట భూమి లేని వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలు అందించాలన్నారు.